క్లుప్తంగా

బీరప్ప ఆలయానికి బోర్‌వెల్ వేయిస్తా



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి పట్నాల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీరప్ప దేవాలయానికి బోర్‌వెల్ త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

అలరించిన ఆటల పోటీలు



పోటీల్లో పాల్గొన్న మహిళలు

గోదావరిఖని: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. సింగరేణి మహిళలు, కార్మికుల పిల్లలకు బాంబే ఇన్‌సిటీ, బాల్‌త్రో, బాల్ ఇన్ బాస్కెట్, మ్యూజికల్ చైర్, ఆటలపోటీలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు సవితామనోహర్, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



గోదావరిఖనిటౌన్: స్థానిక ఎన్టీపీసీకి చెందిన తిరకాల మల్లేశ్‌గౌడ్ 2వ వర్ధంతి సందర్భంగా తన కుటుంబ సభ్యులు భార్య తిరకాల రాజేశ్వరి, కూతుళ్లు హర్షిత, హారిక గోదావరిఖని తిలక్‌నగర్‌లోని శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం నిత్యావసర వస్తువులు, చీరలు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు కొటం బాపు, కుటుంబ సభ్యులు ఎం.శ్రీనివాస్‌గౌడ్, సుజాత, శివవర్షిత్‌గౌడ్ పాల్గొన్నారు.

గోదావరి హారతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

ధర్మారం: గోదావరి హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ధర్మారం మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. జూన్ 3 నుంచి ప్రారంభవుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు కోరారు. బీజేపీ నాయకులు కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, జందిలి రాజయ్య, మెడవేని శ్రీనివాస్, సందనవేని లక్ష్మణ్, తీగుళ్ల సతీశ్‌రెడ్డి, దేవి రజనీకాంత్, దేవి మల్లేశం, ఎల్లాల మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న సతీశ్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని శ్రీసరస్వతీశిశు మందిర్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనుల కోసం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఎలైట్ సెక్రటరీ సతీశ్‌రెడ్డి రూ.25వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సంపత్‌రావు, శశాంక, వెంకటేశం, రాజ్‌గోపాల్, బొడ్ల మహేశ్, హన్మంతరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డ్రైవర్లకు ప్రమాద బీమా పత్రాలు అందజేత



బీమా పత్రాలు అందిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: వాహన డ్రైవర్లకు తనవంతు సాయం అందిస్తానని బీజేపీ నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి తెలిపారు. మంథనిలోని మహాలక్ష్మి గార్డెన్‌లో బుధవారం అనసూయమ్మ ట్రస్టు ద్వారా డ్రైవర్లకు ఉచితంగా ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. నాయకులు కీసరి సదయ్య, గుర్రాల తిరుపతి, సిలివేరు నరేశ్, గుండవేన స్వామి, బండెల శ్రీనివాస్ ఉన్నారు.

డంపింగ్ యార్డు.. పర్యవేక్షణ కరువు

- చెత్తను కాల్చుతూ.. ఇష్టానుసారం పడేస్తున్న వైనం
- శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
- ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగ

సుల్తానాబాద్: స్వచ్ఛ సుల్తానాబాద్ అంటూనే స్వచ్ఛతకు తూట్లు పొడుస్తున్నారు. తడి, పొడి చెత్తపై అవగాహన పెంచాలంటూనే చెత్త కుప్పలను గుట్టలుగా పోస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం సూచనలకు పురపాలిక అధికారుల ఆచరణకు ఎక్కడా పొంతన ఉండడం లేదు. సుమారు ఎకరాల్లో విస్తరించి ఉన్న డంపింగ్ యార్డు పర్యవేక్షణను పూర్తిగా గాలికొదిలేశారు. అపరిశుభ్రతతో పాటు అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. యార్డును చదును చేయించేందుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. ఇదేంటని పాలకవర్గం ప్రశ్నించే పరిస్థితుల్లో లేదు.

పొగతో శ్వాసకోస సమస్యలు..

వేసవి వచ్చిందంటే యార్డులో చెలరేగుతున్న మంటలతో చుట్టుపక్కల ఉన్న వందలాది ప్రజలకు, చెట్లకు నష్టం ఏర్పడుతోంది. ముఖ్యంగా డంపింగ్ యార్డు పక్కనే ఉన్న మార్కండేయ కాలనీ, అశోక్ నగర్, గొల్లపల్లి కాలనీవాసులకు రాత్రివేళలో దుర్వాసనతో పాటు పొగమంచు రావడంతో అనేక రోగాల బారిన పడుతున్నట్లు ఇటీవల మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 15 వార్డులుండగా ఇందులోని 15 వార్డుల్లో సేకరించిన చెత్తంతా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ప్రతిరోజూ సుమారు 3 నుంచి 4 టన్నుల వరకు చెత్త సేకరిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో చెత్తను చదును చేసే యంత్రాలు లేవు.

పేరుకుపోతున్న చెత్త..

డంపింగ్ యార్డుతో కాలనీవాసులకు అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. పిల్లలు, పెద్దలు ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. డంపింగ్ యార్డుకు వ్యర్థాలను తీసుకొచ్చి ఇష్టానుసారం పడేయడం, కాలినప్పుడల్లా కాలుష్యం, పొగ కమ్ముకోవడంతో శ్వాసకోశ వ్యాధులతో సతమతమవుతున్నారు. డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను చదును చేయకపోవడంతో చెత్త కుప్పలపై ప్లాస్టిక్ కవర్లు తిని పశువులు ఇప్పటి వరకు పదుల సంఖ్యలో అస్వస్థతకు గురై మృతి చెందాయి. డంపింగ్ యార్డులో చెలరేగుతున్న మంటలతో వెలువడే పొగ కిలోమీటర్ దూరం వరకు కమ్మేస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో తిరిగే జనాలకు దగ్గు, ఆయాసం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా డంపింగ్ యార్డును సమర్థవంతంగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

ఊపిరి తీసుకోలేకపోతున్నాం



రాత్రి సమయంలో పొగమంచు రావడంతో ఊపిరి తీసుకోలేకపోతున్నాం. పొగ రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కాలనీలో పలు రకాల సమస్యలు పొగతో వస్తున్నాయి. ఆస్పత్రులకు వెళ్లినప్పటికీ పొగతోనే వ్యాధుల బారిన పడుతున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు.

– రాజేశం, మార్కండేయ కాలనీ

కమిషనర్‌కు ఫిర్యాదు చేశా



పొగ రావడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశా. పొగ ఇంట్లో చేరి పలు రకాల రోగాలకు దారితీస్తోంది. ఇప్పటికే ఒక చిన్న బాలుడు, మరొకరు మృత్యువాత పడ్డ విషయం అందరికీ తెలిసిందే. అధికారులు రాత్రివేళలో కాలుష్యం రాకుండా చూడాలి.

– చింతల సునీత, కౌన్సిలర్, మార్కండేయ కాలనీ

మంథని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని: మంథని సుందరీకరణ, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు జెడ్పీ చైర్మన్ పుట్ట మధు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రావుల చెరువుల కట్ట అభివృద్ధితో పాటు పలు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీని జిల్లాలో ఆదర్శంగా నిలపాలనే ఆలోచన దిశగా వెళ్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే పట్టణంలో అనేక సుందరీకరణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రావులచెరువు, తమ్మిచెరువు, బొక్కలవాగు కట్టపై వాకింగ్ ట్రాక్, సిమెంట్ రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే పనులకు ఆటంకం కలుగుతుందని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం దేవునిపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రూ.50లక్షలతో అభివృద్ధి చేసే పనులకు బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, సర్పంచ్ రావిశెట్టి కిషన్ ప్రారంభించారు. ఈ పనులకోసం పాలకుర్తి మండలం కుక్కలగూడూరుకు చెందిన దాతలు పోతరాజుల అంబికాదేవి, రాధాకిషన్ రూ.10లక్షలు మ్యాచింగ్ కంట్రిబ్యూషన్‌గా సమకూర్చగా, సీజీఎఫ్ నిధుల నుంచి రూ.40లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శంకరయ్య, జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, ఎంపీటీసీ పందిళ్ల లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్, నర్సింగం, లక్ష్మీనారాయణ, బొక్కల సంతోష్, కారె శ్రీనివాస్, ఆడెపు వెంకటేశం, రాజనరేందర్‌రెడ్డి, నారాయణ, తిరుపతి, రాజేశం, తలారిసాగర్, సదయ్య పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

ఓదెల: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొత్కపల్లిలో బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ కావటి రాజు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కరుణశ్రీ

ధర్మారం: జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ కోరారు. ధర్మారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుస్కూరి జితేందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలామోద్దీన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఎంపీడీవో జయశీల, ఏపీవో రమేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లిరూరల్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రవేశం పొందగోరే విద్యార్థులు 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మినర్సయ్య కోరారు. విద్యార్థులు నేరుగా కాలేజీలో హెల్ప్‌లైన్ సెంటర్‌కు వచ్చినా ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశముందన్నారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందుతోందని, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు.

ఆటల పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న అధ్యక్షురాలు శ్రీదేవి

కమాన్‌పూర్(మంథని): జూన్ 2 నుంచి నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఏపీఏ ఏరియా మహిళా ఉద్యోగులకు బుధవారం జీఎం కార్యాయలంలో ఆటల పోటీలను ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 5న జరిగే కార్యక్రమంలో బహుమతి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో 20రోజుల నుంచి నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం బుధవారంతో ముగిసింది. గ్రామంలో 2457 మందికి కంటి పరీక్షలు చేసి 304 మందికి కంటి అద్దాలు అందజేసినట్లు రెఫర్ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా తెలిపారు. కంటివెలుగు వైద్యసిబ్బందిని సర్పంచ్ గొల్లె కావేరి సన్మానించారు.

రేపు సుదర్శన నరసింహయాగం

మంథని: రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ భారత ప్రధాని కావాలని కాంక్షిస్తూ 2వ తేదీన మంథని నియోజకవర్గంలోని కాటారం ఆంజనేయ స్వామి ఆలయంలో సుదర్శన నరసింహ యాగం నిర్వహించనున్నట్లు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి తెలిపారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, నాయకులు రాజేశ్, మల్లయ్య, అర్జయ్య, చిరంజీవి, రమేశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

✦'ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం'

గోదావరిఖని: ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వాస్తవాలు వివరిస్తామని తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షుడు గొర్రె రమేశ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. నాయకులు తిరుపతి, బానుచందర్, అఖిల్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

✦ఉద్యోగ విరమణ సన్మానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థలో ఇన్నిరోజులు పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న పలువురు ఉద్యోగులను బుధవారం పరిపాలనా భవనం ఆడిటోరియంలో జంగ అంజయ్య, గుజ్జుల సత్యనారాయణ, వీరమల్లు, నాగేశ్వరరావు, రాజమౌళి, కె.స్వామిని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునిల్ కుమార్ సన్మానించారు. జనరల్ మేనేజర్లు, ఏజీఎం (హెచ్ఆర్) బిజయ్‌కుమార్ సిగ్దర్ తదితరులు పాల్గొన్నారు.

✦చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇదులాపూర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుపమరావు మాట్లాడుతూ పౌరులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్ఐలు ఉదయశ్రీ, వైష్ణవి, సర్పంచ్ దొంతరవేన రజిత, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

✦వాటర్ బాటిల్ తయారీకి నూతన యంత్రం

సుల్తానాబాద్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తయారు చేస్తున్న వాటర్ బాటిల్ తయారీకి నూతన యంత్రం వచ్చిందని సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తెలిపారు. ఫిటింగ్ తర్వాత బుధవారం రాయల్ రన్‌ను వారు పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు దామోదర్‌రావు, డైరెక్టర్ గోపాల్, కార్యదర్శి బూర్గు సంతోష్ తదితరులు ఉన్నారు.

✦తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేటకు చెందిన బాలసాని తిరుపతి అనే గీత కార్మికుడు బుధవారం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. మోకు జారడంతో కిందపడి, గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

✦విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

జూలపల్లి: తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు బుధవారం పెద్దాపూర్‌లోని బస్టాండ్ వద్ద బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు భూమిపూజ చేశారు. ఉపసర్పంచ్ బొజ్జ శ్రీనివాస్, వార్డు సభ్యులు వెంకటేశ్, బుర్ర మహేశ్‌గౌడ్, సీపెల్లి అంజయ్య, తీగెల అశోక్‌గౌడ్, కనుకయ్య యాదవ్, డిష్ శ్రీనివాస్, కృష్ణమూర్తి, గంగయ్య, మావురం స్వామి, నర్సయ్య తదితరులు ఉన్నారు.

✦విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని శ్రీభక్తమార్కండేయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. జూన్ 1న గురువారం శ్రీభక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

✦నేడు విగ్రహ ప్రతిష్ఠ

జూలపల్లి: మండల కేంద్రంలోని కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బీరన్న, కమరావతి, మాంకాళమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు గుంటి శంకర్ తెలిపారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనకు విరాళం



విరాళం అందజేస్తున్న సర్పంచ్

జూలపల్లి: కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ప్రతిష్ఠించనున్న బీరన్న, మాంకాళమ్మ, కమరావతి విగ్రహాలకు జూలపల్లి నివాసి, అమెరికాలో స్థిరపడ్డ ఎన్ఆర్ఐ దారబోయిన మధుకర్‌యాదవ్ రూ.60వేలు పంపించారు. ఈ నగదును కురుమ సంఘం అధ్యక్షుడు కోరె శ్రీనివాస్, కుల పెద్ద చీగుర్ల బీరయ్యకు సర్పంచ్ నర్సింహయాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేశం, ఎల్కపెల్లి ఐలయ్య, మేకల మహేశ్, అమరగొండ ఐలయ్య, నిట్టు కనుకయ్య, బండారి మల్లేశం ఉన్నారు.

వైభవంగా బీరన్న నాగవెల్లి పట్నం



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలో కుర్మ, యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న పట్నాల ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీరన్న ఆలయంలో బీరన్న, కమారావతిల నాగవెల్లి పట్నం బీర్ల పూజారులు వైభవంగా నిర్వహించారు. శాసన మండలి చీఫ్ విప్ తానిపర్తి భానుప్రసాదరావు, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు వేరువేరుగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఎంపీపీ తానిపర్తి స్రవంతి, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, సర్పంచ్ గొల్లె కావేరి, ఎంపీటీసీ ఇరుగురాల సావిత్రమ్మ, కెడీసీసీబీ మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వర్‌రావు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నరినేని సుధాకర్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, మాజీ ఎంపీటీసీ మారం కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆవుల చంద్రయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొండ తిరుపతియాదవ్, మాజీ అధ్యక్షుడు మారం మల్లేశంయాదవ్, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కొమురయ్యయాదవ్ పాల్గొన్నారు.

పంబాల కులస్తుల ఆధ్వర్యంలో..

మండలంలోని ధూళికట్టలో పంబాల కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎల్లమ్మతల్లి నాగవెల్లి పట్నం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవ లింగయ్య, దేవ రాజు, దేవ రామకృష్ణ, దేవ సత్తయ్య, లాలయ్య, దేవ శ్రీనివాస్, సాయి, దేవ అజయ్, దేవ అనిల్, రాతు ప్రభాకర్, గంట మొగిలి, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన



మాట్లాడుతున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో బుధవారం ఏర్పాటైన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందశంకర్ తదితర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలన అంతా అవినీతిమయమని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పాలన అందిస్తుందన్నారు. నాయకులు గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, కల్లెపల్లి కిష్టయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

పెద్దపల్లిరూరల్: మండలంలోని అప్పన్నపేటలోని బీరన్న ఆలయంలో, తుర్కలమద్దికుంటలోని ఎల్లమ్మతల్లి ఆలయాల్లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అలాగే బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కూడా అప్పన్నపేట బీరన్న ఆలయంలో జరిపిన పూజల్లో పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు



పనులు చేయిస్తున్న అధికారులు

కమాన్‌పూర్: ఈ నెల 2 నుంచి నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు మండలంలోని నాగారం, గుండారం రైతువేదికల వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతు వేదికలో ఏర్పాటు చేసే సమావేశాలకు రైతులు, ప్రజలు రానున్న నేపథ్యంలో ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏవో ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎంలు, అధికారులు

కమాన్‌పూర్(మంథని): ఆర్జీ–3 డివిజన్ జీఎంగా విధులు నిర్వహిస్తున్న టి.వెంకటేశ్వర్‌రావు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. కాగా జీఎం కార్యాలయంలో ఆర్జీ–2, ఏపీఏ జీఎంలు మనోహర్, వెంకటేశ్వర్లుతో పాటు ఏరియా అధికారులు, ఉద్యోగులు జీఎం దంపతులను సన్మానించారు. అధికారులు ఎలీషా, రాధాకృష్ణ, నరేందర్, రమేశ్, బైద్య, రఘుపతి, శ్రీనివాసులు, విలాస్ శ్రీనివాస్ పోద్దార్, నాగరాజు, చంద్రశేఖర్, కర్ణ, పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి



అవగాహన ర్యాలీ

జూలపల్లి: పొగాకు ఆధారంగా తయారయ్యే ఉత్పత్తులకు దూరంగా ఉండాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వడ్కాపూర్, వెంకట్రావుపల్లె, తేలుకుంట గ్రామాల్లోని ఆయుష్మాన్ భారత్, గ్రామీణ వెల్‌నెస్ సెంటర్లలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు వైద్య పరీక్షలు చేశారు. మండల కేంద్రంలో సిబ్బంది, రోగులతో అవగాహన ర్యాలీ చేపట్టారు.

ఎలిగేడులో ర్యాలీ

ఎలిగేడు: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి, వైద్యసిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

పీఎం మోదీ విజయాలను ప్రజలకు వివరించాలి

జ్యోతినగర్: ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో సంక్షేమ పథకాలు, విజయాలను ప్రజలకు వివరించాలని అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ కోరారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో బుధవారం మల్కాపూర్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహాజన్ సంపర్క్ అభియాన్ రామగుండం అసెంబ్లీ ఇన్‌చార్జి భీమారపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల స్వరూప పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామగుండం: ప్రధాని మోదీ తొమ్మిదేళ్లలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమారపు సంపత్ సూచించారు. అంతర్గాంలో మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అంతర్గాం మండల అధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, ప్రతినిధులు సుభాష్, సంతోష్, తిరుపతి పాల్గొన్నారు.

అంటరానితనం పాటిస్తే చర్యలు

ఎలిగేడు: గ్రామాల్లో అంటరానితరం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ నాగరాజమ్మ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్‌లో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఆర్ఐ రజిత, కార్యదర్శి వినోద్‌కృష్ణ పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని గుంపులలో బుధవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ బండ రాజేందర్, ఎంపీటీసీ తిప్పారపు శారద, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణ పనులు ఆపండి

మంథని: మంథని మండలం పుట్టపాక–ముత్తారం రహదారి నిర్మాణానికి భూములు సర్వే చేశారని, ఈ రహదారి నిర్మాణ పనులపై ఇదే విషయంపై హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసు వేశామని తీర్పు వచ్చే వరకు పనులు చేయొద్దని మంథని, ముత్తారం, రామగిరి మండలాల రైతులు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

ఆర్థికసాయం అందజేత

జ్యోతినగర్: కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలోని ఓడ సుజాత, తల్లి యశోద ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సీతారామ సేవా సమితి సభ్యులు స్థానిక కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి చేతుల మీదుగా రూ.5వేలు, గాండ్ల శ్రీనివాస్ రూ.2వేలు అందించారు.